క్లుప్తంగా

నేడు బ్రహ్మదేవిలో 'గడప గడపకు..'

ముత్తుకూరు : మండలంలోని బ్రహ్మదేవి పంచాయతీలో శనివారం ఉదయం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం జరుగుతుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఇందులో భాగంగా వరకవిపూడి రోడ్డు కూడలి నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాల్గొంటారని వెల్లడించారు.

విద్యతోనే విజ్ఞానం పెంపు



మాట్లాడుతున్న ఎంపీడీఓ

కొడవలూరు : విద్యతోనే విజ్ఞానం పెంపొందుతుందని ఎంపీడీఓ పి.సుబ్రహ్మణ్యం సూచించారు. కొడవలూరు మజరా మూలకట్ల గిరిజన కాలనీలో అక్షర చైతన్యం కేంద్రాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని వారికి పలు సూచనలు చేశారు. చదవడం, రాయడం తెలుసుకున్నప్పుడే మోసపోకుండా జాగ్రత్త పడవచ్చన్నారు. ప్రతిఒక్కరూ అక్షరాస్యులు కావాలని సూచించారు. ఎంపీడీఓ వెంట వెల్ఫేర్ అసిస్టంట్ బాలకృష్ణ ఉన్నారు.

చిన్నారుల చేయూత



దివ్యాంగులిని సన్మానించి నగదు అందజేసిన విద్యార్థులు

పొదలకూరు : నెల్లూరు స్వర్ణదీపం చారిటబుల్ ట్రస్ట్ వద్దులు, దివ్యాంగులు, అనాథల ఆశ్రమానికి పట్టణంలోని విజేత స్కూల్ విద్యార్థులు చేయూతను అందించారు. శుక్రవారం పాఠశాలకు వచ్చిన దివ్యాంగులను సత్కరించిన చిన్నారులందరూ కలిసి ట్రస్ట్‌కు రూ.8,500 నగదును అందజేశారు. కరస్పాండెంట్ కామాక్షమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిచ్చులు పెట్టడమే సోమిరెడ్డి నైజం

- యాదవ నేతల మండిపాటు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ యాదవ నేతలు

వెంకటాచలం : కులాలు, వర్గాల మధ్య చిచ్చు పెట్టి రాజకీయ లబ్ధిపొందడమే సోమిరెడ్డి నైజమని వైఎస్సార్‌సీపీ యాదవ నేతలు విమర్శించారు. సర్వేపల్లి నియోజకవర్గంలో యాదవులను అణగతొక్కుతున్నారంటూ సోమిరెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాలపై మండలంలోని యాదవ సామాజిక వర్గానికి చెందిన వైస్ ఎంపీపీ పచ్చబట్ల మస్తానయ్య, కప్పిర సూరి యాదవ్, ఎద్దల మస్తానయ్య, గుర్రం పుట్టయ్య, అశోక్, సురేంద్ర, ప్రసాద్‌తో పాటు మరికొందరు నేతలు వెంకటాచలంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు సోమిరెడ్డి పార్టీలతో ప్రమేయం లేకుండా యాదవులను అనేక ఇబ్బందులు పెట్టారన్నారు. చెముడుగుంట సర్పంచ్ చెక్ పవర్‌ను రద్దు చేయించి, 85 రోజులు ఇవ్వకుండా సోమిరెడ్డి కక్షకట్టిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మందల వెంకటశేషయ్య, గుడ్లూరువారిపాళెనికి చెందిన సురేంద్రపై తప్పుడు కేసులు పెట్టించలేదా అని మండిపడ్డారు. ప్రస్తుత టీడీపీ మండలాధ్యక్షుడు గుమ్మడి రాజాను గతంలో కాంగ్రెస్‌లో అనేక ఇబ్బందులు పెడితే, అనికేపల్లి గ్రామానికి వచ్చిన సోమిరెడ్డిని గ్రామస్తులతో కలిసి రాజా అడ్డుకోలేదా అని ప్రశ్నించారు. హుందా రాజకీయాలు చేసే మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఇష్టారాజ్యంగా మాట్లాడితే సహించేది లేదన్నారు.

వ్యాన్‌ను ఢీకొన్న లారీ

- విద్యార్థులకు తప్పిన ప్రమాదం



వెంకటాచలం : నారాయణ నర్సింగ్ కళాశాల వ్యాన్‌ను లారీ ఢీకొన్న సంఘటన వెంకటాచలంలో జాతీయ రహదారిపై శుక్రవారం జరిగింది. ఈ ప్రమాదంలో వ్యాన్‌లో ప్రయాణిస్తున్న విద్యార్థులకు ఎలాంటి గాయాలు కాలేదు. నెల్లూరు వైపు నుంచి వెంకటాచలం వైపు వెళ్తున్న వ్యాన్‌ను సర్వేపల్లి క్రాస్‌రోడ్డు వద్ద లారీ ఢీకొంది. ప్రమాదం కారణంగా జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఆగిపోగా, సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అదనపు తరగతుల్లో అల్పాహారం

- సర్వేపల్లి నియోజకవర్గంలో పది విద్యార్థులకు ప్రత్యేకం
- మంత్రి కాకాణి చొరవతో అమలు



ముత్తుకూరు హైస్కూల్‌లో అందజేస్తున్న అల్పాహారం

ముత్తుకూరు : సర్వేపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఉన్న జెడ్పీ హైస్కూళ్లలో చదివే 10వ తరగతి విద్యార్థులకు ప్రతిరోజూ సాయంత్రం అల్పాహారం అందించే కార్యక్రమం మొదలైంది. పది పరీక్షలకు సిద్ధమవుతున్న తరుణంలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అదనపు తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొంటున్నారు. ఈ క్రమంలో ఎక్కువ సమయం హైస్కూళ్లలో గడుపుతున్నందు వల్ల ఆకలితో ఇబ్బంది పడకుండా వీరికి సాయంత్రం వేళ అల్పాహారం ఏర్పాటు చేశారు.

46 రోజుల పాటు

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చొరవతో ప్రతి సంవత్సరం నియోజకవర్గంలోని పది పరీక్షలకు ముందు విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేస్తున్నారు. నేలటూరులోని సెంబ్‌కార్ప్ ఎనర్జీ ఇండియా సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం 46 రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతుంది. నియోజకవర్గంలోని 36 జెడ్పీ హైస్కూళ్లలో 1,926 మంది విద్యార్థులకు సెలవు రోజుల్లో తప్ప మిగిలిన రోజుల్లో అల్పాహారం అందజేస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేక మెనూ రూపొందించి, ప్రతి రోజూ ప్రత్యేక రుచులతో అల్పాహారం అందిస్తున్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో మాత్రమే అమలు చేసే ఈ కార్యక్రమానికి సెంబ్‌కార్ప్ ప్రాజెక్టు సుమారు రూ.18 లక్షల వ్యయం చేస్తోంది.



టీపీ గూడూరులో విద్యార్థులకు అందజేస్తున్నన్న అల్పాహారం

మండలం	జెడ్పీ హైస్కూళ్ల సంఖ్య
ముత్తుకూరు	6
పొదలకూరు	11
మనుబోలు	6
వెంకటాచలం	8
టీపీగూడూరు	5

పది విద్యార్థులకు ఎంతో ఊరట



పదో తరగతి పరీక్షలకు తయారయ్యే విద్యార్థులకు ఈ అల్పాహారం ఎంతో ఊరట, శక్తిని కలిగిస్తుంది. జెడ్పీ చైర్మన్‌గా ఉన్నప్పటి నుంచి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. స్టడీ అవర్స్‌లో ఎక్కువ సమయం తరగతి గదుల్లో గడిపే విద్యార్థులు అలసిపోకుండా ఉండేందుకు అల్పాహారం ఎంతో ఊరట, ఉత్సాహం కలిగిస్తుంది.

– చెంచురామయ్య, హెచ్‌ఎం, ముత్తుకూరు జెడ్పీ హైస్కూల్

కల్యాణం.. కమనీయం



కల్యాణ వేదికపై స్వామి, అమ్మవార్లు

బుచ్చిరెడ్డిపాళెం : మండలంలోని జొన్నవాడలో కొలువైన మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి అమ్మవారి ఆలయంలో స్వామివారి కల్యాణం శుక్రవారం కమనీయంగా జరిగింది. తొలుత అమ్మవార్లకు అభిషేకాలు, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గంగా, కామాక్షితాయి సమేత మల్లికార్జున స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా కల్యాణాన్ని జరిపించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యంనాయుడు, ఈఓ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ఆదర్శప్రాయులు సావిత్రీబాయి పూలే

ముత్తుకూరు : మహిళలకు చదువు చాలా ముఖ్యమని ఆచరించిన సావిత్రీబాయి పూలే ఆదర్శప్రాయులు అని ముత్తుకూరు జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం చెంచురామయ్య అన్నారు. జెడ్పీ హైస్కూల్లో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. సావిత్రీబాయి పూలే భారతదేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయిని అని గుర్తుచేశారు. విద్యాబోధనలో ఆమె ఎందరికో ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.



పూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలపండి



వెంకటాచలంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



కొడవలూరు : నార్తురాజుపాళెంలో ప్రచారం నిర్వహిస్తున్న డీసీఎమ్మెస్ చైర్మన్



కోవూరు : పోతిరెడ్డిపాళెంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న డీఏఏబీ చైర్మన్

- పేర్నాటి, పర్వతరెడ్డికి ఓటు వేయాలని విస్తృత ప్రచారం

కొడవలూరు : తూర్పు రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలకు సంబంధించి వైఎస్సార్‌సీపీ బలపరిచిన అభ్యర్థులు పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలకు మద్దతు తెలపాలని డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు కోరారు. మండలంలోని నార్తురాజుపాళెం మహాలక్ష్మమ్మ గుడి, సర్కారుతోపు ప్రాంతాల్లో శుక్రవారం ఆయన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ, పట్టభద్రుల ఓటర్లను కలిసి రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గాలి జ్యోతి, సర్పంచ్ బి.సుప్రియ, నాయకులు పెద్దిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, కొండా శ్రీనివాసులురెడ్డి, ఎండి కరిముల్లా, గాలి సునీల్ పాల్గొన్నారు.

ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ ప్రచారం

వెంకటాచలం : ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ కొర్నా నారాయణ ముదిరాజ్ కోరారు. మండలంలోని కంటేపల్లిలో శుక్రవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో కార్పొరేషన్ సభ్యుడు శ్రీరామ్ గురుస్వామి, వైఎస్సార్‌సీపీ నేతలు వెలిబోయిన వెంకటేశ్వర్లు, రమేష్, కిరణ్‌కుమార్, సుధీర్, శివప్రసాద్, కనకట్ల ప్రమీల, వసంత, రామమ్మ పాల్గొన్నారు.

- వెంకటాచలంలో ప్రభుత్వ కార్యాలయాలు, జూనియర్ కళాశాలలకు పార్టీ నేతలు శుక్రవారం వెళ్లి తొలి ప్రాధాన్యత ఓటును వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి మందల వెంకటశేషయ్య మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి పనులతో అన్నివర్గాల ప్రజలు వైఎస్సార్‌సీపీకి అండగా నిలుస్తున్నారని చెప్పారు.

పేర్నాటిని గెలిపించుకుందాం

మనుబోలు : పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని గెలిపించుకుందామని కొమ్మలపూడి సర్పంచ్ బందెల వేణుగోపాల్ కోరారు. మండలంలోని కొమ్మలపూడి, జట్లకొండూరు, మనుబోలు గ్రామాల్లో శుక్రవారం పేర్నాటికి మద్దతుగా వైఎస్సార్‌సీపీ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంత్రి కాకాణి ఆదేశాల మేరకు పార్టీ కార్యకర్తలు పేర్నాటి విజయానికి కృషి చేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ నేతలు గుండాల శిరీష, ఆవుల తులసీరాం, కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, ముంగర రవీంధర్‌రెడ్డి, దాసరి భాస్కర్‌గౌడ్, మహేంద్రవర్మ, గుంజి రమేష్, చందులూరు శ్రీనివాసులు, చల్లా నవకోటి, గుమ్మా శ్రీనివాసులు, దయాకర్, నాగూర్‌బాష ఉన్నారు.

- **పొదలకూరు** : పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ పట్టణంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాకాణి రమణారెడ్డి నగర్లో వార్డు సభ్యుడు, మైనారిటీ నాయకుడు ఎస్కే అంజాద్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓటర్లను కలిసి ఓటు వేయాల్సిందిగా కోరారు. పట్టణంలోని రామనగర్‌గేటు సెంటర్ ప్రాంతంలో పేర్నాటికి ఓటేసి గెలిపించాలని ఉపసర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యుడు జి.శ్రీనివాసులు, సచివాలయ కన్వీనర్లు శివప్రసాద్‌రెడ్డి, సురేఖ, మస్తాన్, ఖాదర్ పాల్గొన్నారు.

గౌతమ్‌నగర్‌లో..

కొడవలూరు : పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి గెలుపు కోసం మండలంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. గౌతమ్‌నగర్‌లో సర్పంచ్ నాగిరెడ్డి సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రామంలోని పట్టభద్రుల ఇంటికి వెళ్లి పేర్నాటిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు గోళ్ల విజయకుమార్, ఎల్లు జనార్దన్, మోచర్ల మల్లికార్జున, కరేటి కాంత్, వెంకటకృష్ణ పాల్గొన్నారు.

కొడవలూరులో..

కొడవలూరులో వైఎస్సార్‌సీపీ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల ఓటర్ల ఇంటికి వెళ్లి పేర్నాటికి తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ఎస్.ప్రతాప్, వైఎస్సార్‌సీపీ నేతలు నక్కా తిరుపతమ్మ, పొబ్బా రవి, నీలి నాగేశ్వరరావు, షఫీ పాల్గొన్నారు.

- **ఇందుకూరుపేట** : పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డిని గెలపించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ నేతలు మండలంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి ఓటు వేయాలని అభ్యర్థించారు.
- **తోటపల్లిగూడూరు** : పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి విజయం కోరుతూ కోడూరు మేజర్ పంచాయతీ, కోడూరు బిట్-1 మహాలక్ష్మీపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ నేత కావలిరెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి పట్టభద్రులంతా అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి కోడూరు దిలీప్‌రెడ్డి, నేతలు దువ్వూరు శ్రీనివాసులరెడ్డి, ఆగాల శ్రీనివాసులరెడ్డి, తూపిలి విశ్వనాథరెడ్డి, రావూరు గోపి, గిరి పాల్గొన్నారు.
- **కోవూరు** : మండలంలోని పోతిరెడ్డిపాళెం, పడుగుపాడులో డీఏఏబీ చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్‌సీపీలో అన్నివర్గాలకు న్యాయం జరుగుతోందని వివరించారు.
- మండలంలోని పడుగుపాడులో డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలపాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పి.రాధాకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఎస్.నరసింహారెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ కె.ప్రసాద్, సర్పంచ్‌లు ఎస్.శ్రీవాణి, లక్ష్మీకుమారి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.
- **బుచ్చిరెడ్డిపాళెం** : బుచ్చి పట్టణంలోని పలు ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ నేత కోడూరు మధుసూదన్‌రెడ్డి శుక్రవారం ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.



మనుబోలు: కొమ్మలపూడిలో..



వెంకటాచలం : ఎన్నికల ప్రచారంలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్



ఇందుకూరుపేట : మైపాడులో..



తోటపల్లిగూడూరు : మహాలక్ష్మీపురంలో..



కొడవలూరు : గౌతమ్‌నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



పొదలకూరు : కాకాణి నగర్లో..



పొదలకూరు : రామనగర్‌గేటు సెంటర్‌లో..



కోవూరు : పడుగుపాడులో..



బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో..

మర్యాదపూర్వకంగా..



వెంకయ్యనాయుడుతో మాట్లాడుతున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

వెంకటాచలం : మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడును రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్‌లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో పలు విషయాలపై వేమిరెడ్డితో వెంకయ్య చర్చించారు.



ముత్తుకూరు : వెంకయ్యనాయుడును కలిసిన షఫీఉల్లా

ముత్తుకూరు : జాతీయ మైనారిటీ కమిషన్ సలహాదారుడిగా నియమితులైన అబ్దుల్ షఫీఉల్లా శుక్రవారం మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడిని కలిసి, ఆశీస్సులు అందుకున్నారు. వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్టులో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మణి, వావిళ్ల ప్రసాద్ ఉన్నారు.

నులిపురుగుల నివారణ దినోత్సవంపై సమీక్ష



మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీహరి

కోవూరు : ఈనెల 14న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై కోవూరు ఎంపీడీఓ కార్యాలయంలో ఇనమడుగు పీహెచ్‌సీ వైద్య బృందంతో ఎంపీడీఓ ఎం.శ్రీహరి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలతో పాటు కాలేజీలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు ఆల్‌బెండజోల్ మాత్రలను వేయాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యుడు ఇర్ఫాన్, ఎంఈఓ రెహమాన్, వైద్యారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్‌కు సన్మానం



విజయ్‌కుమార్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

ఇందుకూరుపేట : రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన గొల్లపల్లి విజయ్‌కుమార్‌ను ఆ సంస్థ అధికారులు శుక్రవారం పూలమాలలు, శాలువతో సత్కరించారు. మండలంలోని పున్నూరులో ఉన్న విజయ్‌కుమార్ నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పశుసంవర్థకశాఖ కార్యనిర్వాహణాధికారి సోమయ్య, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ వసంతరాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కోవూరు : కోవూరు పరిసరాల్లోని గ్రామాల్లో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏడీ సతీష్ శుక్రవారం తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

నెల్లూరు(క్రైమ్) : కారు ఢీకొనడంతో ద్విచక్ర వాహన చోదకుడు గాయాలపాలైన ఘటనపై సౌత్ ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. వివరాలు..క్రాంతినగర్‌కు చెందిన సాయితేజ ఈ నెల 5న తనబైక్‌పై కొత్తూరుకు బయలుదేరాడు. డైకస్‌రోడ్డు జేకేకాలనీ వద్దకు వచ్చేసరికి కారు వేగంగా వచ్చి అతనిని ఢీకొంది. ఈ ఘటనలో ఆయనకు గాయాలయ్యాయి. ఈ మేరకు బాధితుడి భార్య అశ్విని సౌత్‌ట్రాఫిక్ పోలీసులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.